ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక




## 12 ఎంపీ స్థానాలు గెల్చుకుంటున్నాం

బిజెపికి రాష్ట్రంలో తిరుగులేదు..

మల్కాజిగిలో ఈటెల భారీ మెజార్టీతో గెలుపు

సికింద్రాబాద్‌లో నా గెలుపును ఎవరూ ఆపలేరు

ఈటెల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న కిషన్ రెడ్డి

2లో..


సంపుటి: 2 | సంచిక: 8 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 19 ఏప్రిల్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్




## రాహుల్ ప్రధాని కావడం ఖాయం

### జూన్ 9న ప్రమాణస్వీకారం చేయడం ఖాయం

### కేరళలో రైతుల సమావేశంలో రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత ఉదయం): రాసిపెట్టుకోండి.. జూన్ 9న రాహుల్ గాంధీ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేరళలోని వాయనాడ్ లో రైతుల సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేరళ ప్రజలు కష్టపడే మనస్తత్వం కలిగిన వారు..తెలివైన వారన్నారు. కేరళ ప్రజల శ్రమ వల్ల దుబాయ్ లాంటి దేశాలు అభివృద్ధి చెందాయి.. కానీ కేరళ అభివృద్ధి కాలేదన్నారు. కేరళ సీఎం పినరయి విజయన్, ఆయన కుటుంబ సభ్యులు అవినీతిలో మునిగిపోయారన్నారు. బంగారం స్మగ్లింగ్ లో సీఎం విజయన్ కుటుంబ సభ్యుల పాత్ర ఉండటం నాకు ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. సీఎం విజయన్ పై ఈడీ, ఆదాయపన్ను కేసులున్నా.. ఆయనపై మోడీ చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రధాని మోడీతో కేరళ సీఎం విజయన్ రహస్య ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. రాష్ట్రాల ప్రయోజనాలు, నిధుల కోసం కేంద్రంతో పోరాటం చేయాలన్నారు. తెలంగాణ, కర్ణాటక, జార?ండ్, ఢిల్లీ లాంటి రాష్ట్రాలు కేంద్రంతో నిధుల కోసం పోరాడుతున్నాయన్నారు. కేరళ సీఎం విజయన్ మాత్రం కేంద్రంతో ఎలాంటి పోరాటం చేయడం లేదన్నారు. పైకి సీపీఎం ముఖ్యమంత్రిగా, కమ్యూనిస్టు నాయకుడిగా కనిపిస్తున్న విజయన్ %ా% కమ్యూనిస్టు కాదు.. కమ్యూనలిస్టు అన్నారు. మతతత్వ బీజేపీతో కలిసి విజయన్ పని చేస్తున్నాడని తెలిపారు. వాయనాడ్ లో బీజేపీ అభ్యర్థి సురేంద్రన్ కి కేరళ ముఖ్యమంత్రి విజయన్ మద్దతు ఇస్తున్నారని తెలిపారు. సొంత పార్టీ సీపీఎంతో పాటు కేరళ ప్రజలను పినరయి విజయన్ మోసం చేస్తున్నారని అన్నారు. ఈడీ, ఆదాయపన్ను కేసులున్ననని రోజులు సీపీఎం పార్టీ కోసం

..మిగతా 2లో

## నేటినుండి సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన

నేడు మహబూబ్ నగర్‌లో పర్యటన

2

# టచ్‌లో 20 మంది ఎమ్మెల్యేలు

## అయినా కాంగ్రెస్‌ను పడగొట్టే ఉద్దేశ్యం లేదు



## కవిత అరెస్ట్ ముమ్మాటికీ అక్రమం

కక్షతో ఇరికించారు: కేసీఆర్

2

మేం ఊరుకున్నా..రేపు మోడీ ఊరుకుంటాడా

మమ్ములనే ఆగంపట్టించే ప్రయత్నం చేశారు

కక్షతోనే కవితపై లిక్కర్ కేసు పెట్టారు

లోక్‌సభ ఎన్నికల తరవాత రాజకీయ గందరగోళం

బీఆర్ఎస్ ఖచ్చితంగా 11 సీట్లు గెలవబోతోంది

తెలంగాణలో పరిస్థితి మనకే అనుకూలంగా ఉంది

22నుంచి బస్సు యాత్రలు చేపడతాం

బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత ఉదయం): తనతో ఇరవై మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన అసవరం తమకు లేదన్నారు. కానీ మోదీ ఈ ప్రభుత్వాన్ని పడగొట్టకుండా ఉంటారా అని ప్రశ్నించారు. 20 మంది ఎమ్మెల్యేలను తీసుకొని రావాలా సార్ అని ఓ సీనియర్ కీలక నేత తనను సంప్రదించాడు. ఇప్పుడే వద్దని వారించానని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ ప్రతినిధులతో కేసీఆర్ చర్చించారు. ఈ సందర్భంగా కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ మనుగడపై కీలక వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయం గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఏ రాజకీయ గందరగోళం జరిగినా బీఆర్ఎస్‌కే మేలు జరుగుతుంది. ఉద్యమకాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు. బస్సు యాత్ర రూట్ మ్యాప్ ఇవాళ ఖరారవుతుంది. కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైంది.. రానున్న రోజులు మనవే. పార్లమెంట్‌లో మన గళం వినిపించాల్సిన అవసరం ఉంది. కొందరు నేతలు పార్టీని వీడి వెళ్లినంత మాత్రానా బీఆర్ఎస్‌కు నష్టం ఏమీ లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు.కాంగ్రెస్‌లో టీమ్ వర్క్ లేదు.. స్థిరత్వం లేదు. ఇప్పటి వరకు 8 లోక్‌సభ సీట్లలో గెలుస్తామని సర్వేలు చెబుతున్నాయి. మరో మూడు స్థానాల్లో విజయావకాశాలు ఉన్నాయని కేసీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ కు 111 మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పుడే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనేందుకు బిజెపి నేతలు ప్రయత్నించా రన్నారు. తాము దొరక బట్టుకున్నామని అందుకే మోదీ కక్ష కట్టారని కేసీఆర్ తెలిపారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో బీఎల్ సంతోష్ ను అరెస్టు చేసేందుకు పోలీసుల్ని పంపామని .. అందుకే అమిత్ షా, మోదీ కక్ష కట్టి.. కవితను అరెస్టు చేయించార న్నారు. లిక్కర్ కేసు ఉత్తదేనని కేసీఆర్ వ్యాఖ్యానించినట్లుగా బీఆర్ఎస్ వర్గాలు

..మిగతా 2లో



## కార్పోరేట్ల కొమ్ముకాస్తున్న మోడీ

### ఆదానీ అత్యంత పేదవాడు అంటూ సెటైర్లు

### కేరళ పాలక్కాడ్‌లో రాహుల్ ప్రచారం

తిరువనంతపురం,ఏప్రిల్ 18 (ప్రభాత ఉదయం): ప్రధాని మోడీ కార్పోరేట్ల కొమ్ము కాస్తున్నారని మరోమారు రాహుల్ మండిపడ్డారు. దేశంలో అత్యంత పేదవాడు ఆదానీ అంటూ ఎద్దేవా చేశారు. లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ దిగ్గజ నేతలు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈ తరుణంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కేరళలోని పాలక్కాడ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా బీజేపీని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ గురువారం కేరళలోని పాలక్కాడ్ జిల్లాలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. 'రెండు భారతదేశాలు' ఉన్నాయన్నారు. ఒకటి బిలియనీర్లకు మాత్రమే సంబంధించింది. ఇక్కడ వారు కలలను నెరవేర్చుకోగలరు. మరొకదానిలో పెద్ద సంఖ్యలో ప్రజలు నివసిస్తున్నారు అని అన్నారు. మన దేశంలో 70 కోట్ల కంటే ఎక్కువ సంపద ఉన్నవారు 22 శాతం మంది మాత్రమే ఉన్నారు. అలాగే రోజుకు రూ.100 కంటే తక్కువ సంపాదించే వారు 70 కోట్ల మంది ఉన్నట్లు రాహుల్ గాంధీ చెప్పారు. తన ప్రసంగంలో పేద, మధ్యతరగతి ప్రజలు చెల్లించే పన్నులను గురించి వ్యాఖ్యానించారు. భారతదేశంలో అత్యంత పేద వ్యక్తి గౌతమ్ అదానీ అని ఎద్దేవా చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 మంది భారతీయుల 16 లక్షల కోట్ల విలువైన బ్యాంకు రుణాలను మాఫీ చేశారని రాహుల్ గాంధీ ఆరోపించారు. భారతదేశంలో అస్థిరతను సృష్టించడం, ఒక భారతీయుడు మరొక

..మిగతా 2లో

## ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

### పలుచోట్ల అభ్యర్థుల నామినేషన్లు దాఖలు




హైదరాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత ఉదయం): తెలుగు రాష్టాల్లో్ నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. తొలిరోజు వివిధ పార్టీలకు చెందిన కీలక నేతలు భారీ ర్యాలీలతో ఆర్వో కార్యాలయాల వద్దకు చేరుకుని నామినేషన్ పత్రాలను సమర్పించారు. దీంతో అక్కడ కోలాహలం నెలకొంది. నోటిఫికేషన్ విడుదల కావడంతో ఉదయం 11 గంటల నుంచి నామినేషన్లను కార్యాలయాల్లో రిటర్నింగ్ అధికారులు స్వీకరించారు. ఏపీలోని ఒంగోలు లోక్‌సభ స్థానానికి తెదేపా అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కర్నూలు ఎంపీ అభ్యర్థిగా బస్తిపాడు నాగరాజు (తెదేపా), విజయవాడ పశ్చిమ శాసనసభ స్థానానికి భాజపా తరఫున కేంద్ర మాజీ మంత్రి సుజనాచౌదరి నామినేషన్లు వేశారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి (తెదేపా), బుట్టా రేణుక (వైకాపా), శ్రీశైలం అభ్యర్థిగా శిల్పా చక్రపాణిరెడ్డి (వైకాపా).. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి (తెదేపా), ఎన్టీఆర్ జిల్లా గన్నవరం అభ్యర్థిగా యార్లగడ్డ వెంకట్రావు (తెదేపా) నామినేషన్ పత్రాలను ఆర్వోకి సమర్పించారు. తెలంగాణలో మల్కాజిగిరి లోక్‌సభ స్థానానికి భాజపా తరఫున మాజీ మంత్రి ఈటల రాజేందర్ నామినేషన్ వేశారు. మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా డీకే అరుణ (భాజపా), నల్గొండ లోక్‌సభ అభ్యర్థిగా శానంపూడి సైదిరెడ్డి (భాజపా) నామినేషన్లు దాఖలు చేశారు. భువనగిరి స్థానానికి ప్రజావాణి పార్టీ అభ్యర్థిగా లింగిడి వెంకటేశ్వర్లు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఆర్వోకు అందజేశారు.



2

## బీఆర్ఎస్‌కు మరో షాక్

బేతి సుభాష్‌రెడ్డి పార్టీకి రాజీనామా

బీజేపీ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం



## ఆన్‌లైన్ ద్వారా కూడా నామినేషన్ల దాఖలు

### బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి లెక్కలు చూపాలి

### తాజాగా రెండు ఫోటోలను ఫారమ్‌కు జతచేయాలి

### ఎన్నికల అధికారి వికాస్ రాజు

హైదరాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత ఉదయం): లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ పత్రాలను ఆన్‌లైన్‌లో కూడా అందించొచ్చని సీఈసీ వికాస్ రాజ్ చెప్పారు . నామినేషన్ పత్రాల్లో తప్పనిసరిగా తాజా ఫోటోలు పెట్టాలని తెలిపారు. లేదంటే నామినేషన్ పత్రాలను తిరస్కరిస్తామన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నామినేషన్ ఫామ్, అఫిడవిట్ లు జాగ్రత్తగా నింపాలని తెలిపారు. ఫా-ఏ, ఫాం-బీపై ఒరిజినల్ సంతకాలు ఉండాలని చెప్పారు. నామినేషన్ పేపర్లు దాఖలు సమయంలో ఒకసారి ఆర్వో ఆఫీస్ కు ఎంటరైతే బయటకు వెళ్ళడానికి వీలు లేదన్నారు వికాస్ రాజ్. నామినేషన్ పత్రాలు, అఫిడవిట్ల కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయమని ఆర్వోలను ఆదేశించామని తెలిపారు. అభ్యర్థి ఖచ్చితంగా క్రిమినల్ హిస్టరీ పబ్లిష్ చెయ్యాలని చెప్పారు. నామినేషన్ వేసే ప్రతి అభ్యర్థి ముందు రోజు బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి ఎన్నికల ఖర్చు అకౌంట్ లో చూపించాలని.. గతంలో ఓపెన్ చేసిన బ్యాంక్ అకౌంట్ ఉపయోగించవద్దని తెలిపారు. ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల దాఖలుకు గడువుంది. ఏప్రిల్ 26 న నామినేషన్ల పరిశీలన,

..మిగతా 2లో

## భద్రాచలంలో వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం



భద్రాచలం, ఏప్రిల్ 18 (ప్రభాత ఉదయం): భద్రాచల పుణ్యక్షేత్రంలో శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నవమిరోజు జగదాభిరాముని కల్యాణం, ఆ మర్నాడు దశమిరోజున శ్రీరామ పట్టాభిషేకం జరిపించడం ఆనవాయితీ. ఆలయ ప్రాంగణంలోని మిథిలా మండపంలో శ్రీరామ పట్టాభిషేకానికి సర్వాంగ సుందరంగా ఏర్పాట్లు చేశారు. పట్టాభిషేక మహోత్సవం శ్రీరామునికి మాత్రమే జరిపిస్తారు. ఆ తర్వాత ఆయన మూల విరాట్ కు ప్రత్యాక పూజలు నిర్వహిస్తారు. శ్రీరాముడు అరణ్యవాసం నుంచి తిరిగిరాగానే, కైకేయి పుత్రుడైన భరతుడు, రాముడిని సమీపించి తండ్రిమాట నిలబెట్టడంకోసం తృణప్రాయంగా రాజ్యాన్ని విడిచి, నాకు

..మిగతా 2లో

# 12 ఎంపీ స్థానాలు గెల్చుకుంటున్నాం

## బిజెపికి రాష్ట్రంలో తిరుగులేదు.. మల్కాజిగిరిలో ఈటెల భారీ మెజార్టీతో గెలుపు
## సికింద్రాబాద్‌లో నా గెలుపును ఎవరూ ఆపలేరు
## ఈటెల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న కిషన్ రెడ్డి





హైదరాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత ఉదయం): ఎవరూ ఊహించని రీతిలో అత్యధిక స్థానాల్లో భాజపా విజయం సాధించబోతోందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తాము ఎవరికీ బీ టీం కాదని చెప్పారు. ఈ విషయంలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి, మల్కాజిగిరి భాజపా ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ నామినేషన్ ర్యాలీ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో 12కు పైగా స్థానాల్లో భాజపా విజయం సాధిస్తుందని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాజకీయంగా ఈటల అనేక ఉద్యమాలు చేశారని.. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారని చెప్పారు. మల్కాజిగిరిలో ఆయన్ను గెలిపిద్దామన్నారు. ఐకమత్యంతో పనిచేయాలని కార్యకర్తలు, నేతలకు పిలుపునిచ్చారు. నామినేషన్ వేసిన తర్వాత డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేయాలని అధిష్ఠానం సూచించిందని.. కేడర్ అంతా ప్రచారంలో పాల్గొనాలన్నారు. ఇప్పటి వరకు దేశానికి ఏం చేశాం.. ఏం చేయబోతున్నామనేది ప్రజలకు వివరించాలని చెప్పారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక కూడా కీలకమని.. అక్కడ పార్టీ అభ్యర్థి వంశ తిలక్‌ను గెలిపించాలని కోరారు. మల్కాజిగిరిలో ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని.. ఈ విషయంలో తనకు పూర్తి విశ్వాసముందన్నారు. కాంగ్రెస్ ఏం చేసినా తమ గెలుపును ఆపలేదని చెప్పారు. ఈటల రాజేందర్ నామినేషన్ ర్యాలీలో భాజపా కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈటల తన నివాసం నుంచి పార్టీ ముఖ్యనేతలతో కలిసి ఊరేగింపుగా బయల్దేరారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. నామినేషన్ దాఖలు చేసేందుకు ఈటల రాజేందర్‌తో పాటు మరో నలుగురు నేతలను మాత్రమే లోపలికి అనుమతించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా లోక్‌సభ ఎన్నికల్లో తన గెలుపును ఎవరూ ఆపలేరని కిషన్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ ఎంపీగా మరోసారి ప్రజలు తనను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం నాడు ప్రజానివేదికలో భాగంగా కార్యకర్తలతో సమావేశం అయ్యారు. లోక్‌సభ ఎన్నికలపై బీజేపీ పార్టీ కేడర్‌కు దిశానిర్ధేశర చేశారు. అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... తాను పని చేశానని అనిపిస్తేనే ఓటు వేయాలని కోరారు. తనకు ఓటు వేసిన ప్రజలు తలదించుకునే పని ఇంతవరకు చేయలేదన్నారు. తాను ఒక్క రోజు కూడా సమయం వృథా చేయకుండా ప్రజల కోసం పనిచేశానని తెలిపారు. తన నియోజకవర్గంలో కాంట్రాక్టర్లు ఎవరో కూడా తనకు తెలియదన్నారు. తాను పనులు ఇచ్చిన కాంట్రాక్టర్ మొహం కూడా ఇప్పటి వరకు చూడలేదని చెప్పారు. తన నియోజకవర్గ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి కోసమే పని చేశానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, గత మంత్రులు కూడా తనను అసభ్యంగా ధూషించారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు ఓడించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. తాను పని చేశానని భావిస్తేనే ఓటేయండి.. పనిచేయలేదు అనుకుంటే ఓటు వేయొద్దన్నారు. తన పార్టీ సహకారం, కార్యకర్తలు, ప్రజల కృషితోనే తాను గెలిచానని అన్నారు. మరోసారి సికింద్రబాద్ ఎంపీగా పోటీ చేస్తున్నానని తెలిపారు. మరోసారి తనను ఆశీర్వదించి సికింద్రాబాద్ ఎంపీగా గెలిపించాలని కిషన్‌రెడ్డి కోరారు.

# నగరంలో ఒక్కసారిగా మారిన వాతావరణం

## పలుచోట్ల ఉరుములతో వాన



హైదరాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత ఉదయం): నగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. భారీ ఈదురుగాలులతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వానలు ఆహ్లాదపరిచాయి. అక్కడక్కడా జల్లులు కురిశాయి. గురువారం సాయంత్రం హైదరాబాద్ నగర శివార్లలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసాయి. ఉప్పల్, చిలుకానగర్, మల్లాపూర్, నాచారం, చెంగిచెర్ల, కీసర, కొంపల్లి,చర్లపల్లి, కాప్రా, కుషాయిగూడ, జవహర్ నగర్, నేరేడుమెట్, ఈసీఐఎల్ ప్రాంతాల్లో వర్షం కురిసింది. నగరంలోని మిగతా ప్రాంతాల్లో కూడా వర్షం పడే అవకాశం ఉంది. దీంతోపాటు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలంగాణ వాతావరణ శాఖ తెలిపింది. అయితే రేపు పగటి పూట భారీగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. సాయంత్రం కాస్త వానలు పడి, ఉక్కపోత పెరుగుతుందని చెబుతున్నారు.

# కవిత అరెస్ట్ ముమ్మాటికీ అక్రమం

హైదరాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత ఉదయం): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టు ముమ్మాటికీ అక్రమం అని పార్టీ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే కవితను అక్రమంగా అరెస్టు చేశారని తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కేసీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి కూల్చేందుకు బీఎల్ సంతోష్ ప్రయత్నించాడని కేసీఆర్ తెలిపారు. బీఎల్ సంతోష్‌పై కేసు నమోదు చేసి ఆయనకు నోటీసులు పంపామని కేసీఆర్ గుర్తు చేశారు. బీజేపీ కేంద్ర కార్యాలయానికి రాష్ట్ర పోలీసులు వెళ్లారని తెలిపారు. ఈ క్రమంలోనే దుర్మార్గుడైన మోదీ.. బీఆర్ఎస్‌పై కక్ష కట్టారు. కవితపై ఎలాంటి కేసు లేదు.. కక్ష కట్టి అరెస్టు చేశారు. అందుకే కవితను కుట్రపూరితంగా మనీలాండరింగ్ కేసులో ఇరికించారని కేసీఆర్ స్పష్టం చేశారు.

# కార్పోరేట్ల కొమ్ముకాస్తున్న మోడీ

మొదటి పేజీ తరువాయి...

భారతీయుడితో పోరాడేలా చేయడమే బీజేపీ ఆలోచన అని అన్నారు. చివరికి, వారు చేసేదల్లా ప్రధాన మంత్రికి సన్నిహితంగా ఉన్న కొంతమందికి భారతదేశ సంపదను ఇవ్వడమే అని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ తన కంచుకోట అయిన కేరళలోని వయనాడ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. తన నామినేషన్ దాఖలు చేసిన తర్వాత, వయనాడ్ సమస్యలను దేశం, ప్రపంచం దృష్టికి తీసుకురావడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. ఇక్కడి సమస్యలపై పోరాడతానని.. ప్రజలకు అండగా ఉంటానని ఆయన అన్నారు.

# బీఆర్ఎస్‌కు మరో షాక్

## బేతి సుభాష్‌రెడ్డి పార్టీకి రాజీనామా
## బీజేపీ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం

హైదరాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత ఉదయం): గులాబీ పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. ఆ పార్టీని ముఖ్యనేతలు వీడుతున్నారు. ఇప్పటికే చాలామంది నేతలు కారు దిగేశారు. కొందరు కాంగ్రెస్‌లోకి, మరికొందరు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఉన్న కొద్దీమంది నేతలు కూడా లోక్‌సభ ఎన్నికలకు ముందు వెళ్లిపోవాలని డిసైడ్ అయిపోయారు. తాజాగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి గులాబీ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు పంపారాయన. మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి రాజీనామా వెనుక కారణాలు చాలానే ఉన్నాయి. ముఖ్యంగా మల్కాజ్‌గిరి ఎంపీ టికెట్ విషయంలో పార్టీ హైకమాండ్ ఎవరినీ సంప్రదించకుండానే లక్ష్మారెడ్డికి కేటాయించడమే దీనికి కారణంగా తెలుస్తోంది.అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓడిపోయిన తర్వాత కనీసం నియోజకవర్గాల నేతలను సంప్రదించకుండా సొంతంగా నిర్ణయం తీసుకోవడంపై ఆయన కాసింత ఆగ్రహంగా ఉన్నారు. దీనికితోడు ముఖ్యనేతలంతా కారు దిగిపోవడంతో ఇక ఆ పార్టీ పనైపోయిందని భావించారు. చివరకు రాజీన్షామా ద్వారా తన నిర్ణయాన్ని వెల్లడించారు.బీజేపీ తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి. ఉద్యమ కారుడు ఈటెల రాజేందర్‌కు కమలం పార్టీ టికెట్ ఇచ్చిందని, ఆయనను గెలిపించేందుకు నిర్ణయించు న్నట్లు మనసులోని మాట బయటపెట్టారు. బేతి బాటలోనే మరికొందరు నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వారంలో మరికొందరు నేతలు కారు దిగే ఛాన్స్ ఉందని అంటున్నారు.

# జీహెచ్‌ఎంసీ పరిధిలో రికార్డు స్థాయిలో విద్యుత్ వినియోగం

హైదరాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత ఉదయం): వేసవి కాలం రావడంతో తీవ్ర ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. గత కొన్ని రోజులుగా ఎండలు మండిపోతుండటంతో విద్యుత్ వినియోగం విపరీతంగా పెరుగుతోంది. ఫ్యాన్లు, కూలర్లు, ఏసీ, మోటర్ల వినయోగంతో విద్యుత్ డిమాండ్ ఎక్కువవుతోంది. తాజాగా గ్రేటర్ హైదరాబాద్‌లో రికార్డు స్థాయిలో వినియోగం జరిగింది. గురువారం రికార్డు స్థాయిలో 4,053 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ మైలురాయిని అధిగమించిది. 2023 ఏప్రిల్ 18న గరిష్ఠ డిమాండ్ 3,471 మెగావాట్లు కాగా గతేడాదితో పోల్చితే ప్రస్తుతం 582 మెగావాట్ల డిమాండ్ పెరిగింది. అయితే విద్యుత్ డిమాండ్ పెరిగినప్పటికీ అధికారులు ఏలాంటి అంతరాయం లేకుండా నిరంతరం సరఫరా చేశారు. వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరాను అందిస్తున్న విద్యుత్ శాఖ, సిబ్బందిని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు. మే నెలలో విద్యుత్ డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉన్నందున విద్యుత్ సిబ్బంది, అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.



# టచ్‌లో 20 మంది ఎమ్మెల్యేలు

మొదటి పేజీ తరువాయి...

చెబుతున్నాయి. ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం గందరగోళంలో పడుతుందని జోస్యం చెప్పారు. భవిష్యత్ మనదేనని పార్టీ నేతలకు కేసీఆర్ భరోసా ఇచ్చినట్లుగా తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయం గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఏ రాజకీయ గందరగోళం జరిగినా బీఆర్ఎస్‌కే మేలు జరుగుతుంది. ఉద్యమకాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు. బస్సు యాత్ర రూట్ మ్యాప్ ఇవాళ ఖరారవుతుంది. కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైంది.. రానున్న రోజులు మనవే. పార్లమెంట్‌లో మన గళం వినిపించాల్సిన అవసరం ఉంది. కొందరు నేతలు పార్టీని వీడి వెళ్లినంత మాత్రానా బీఆర్ఎస్‌కు నష్టం ఏమీ లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు. రైతు సమస్యలు అజెండాగా ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలి. రైతు సమస్యలపై పోస్టుకార్డు ఉద్యమం ఉధృతం చేయాలి. ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో లక్ష పోస్టుకార్డులు రాయాలి. రైతుల కల్లాల కాడికి వెళ్లి రూ. 500 బోనస్‌పై ప్రభుత్వాన్ని నిలదీయాలి. ప్రభుత్వ హామీలను కాంగ్రెస్ పార్టీకి గుర్తు చేయాలి. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంది. దాన్ని అనుకూలంగా మలుచుకోవాలి అని కేసీఆర్ సూచించారు. బస్సు యాత్రం చేద్దాం.. జనం నుంచి మంచి స్పందన వస్తోందని కేసీఆర్ తెలిపారు. ఈ నెల 22 నుంచి రోడ్డు షోలు నిర్వహిస్తామన్నారు. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని రెండు, మూడు అసెంబ్లీ ఏరియాల్లో రోడ్‌షోలు ఉంటాయన్నారు. రోజుకు రెండు, మూడు రోడ్‌షోలు ఉంటాయన్నారు. ఉదయం సమయంలో రైతుల వద్దకు వెళ్లాలని నిర్ణయించారు. సాయంత్రం వేళ రోడ్డు షోలు, కార్నర్ మీటింగ్స్ నిర్వహించనున్నారు. వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్ సెంటర్లలో భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు కేసీఆర్ పేర్కొన్నారు.రాష్ట్రంలో భవిష్యత్ బీఆర్ఎస్‌దే.. రాబోయే ఎన్నికల్లో గెలుపు కూడా మనదే అని కేసీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేసీఆర్ తెలిపారు. గట్టిగా పోరాడితే లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన నేతలు బాధపడుతున్నారు. అధికారం ఉందని కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తే ఇక్కడంతా బీజేపీ కథ నడుస్తోందని ఓ నాయకుడు తనతో వాపోయాడు. ల్గ÷తు సమస్యలు అజెండాగా ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలి. రైతు సమస్యలపై పోస్టుకార్డు ఉద్యమం ఉధృతం చేయాలి. ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో లక్ష పోస్టుకార్డులు రాయాలి. రైతుల కల్లాల కాడికి వెళ్లి రూ. 500 బోనస్‌పై ప్రభుత్వాన్ని నిలదీయాలి. ప్రభుత్వ హామీలను కాంగ్రెస్ పార్టీకి గుర్తు చేయాలి. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంది. దాన్ని అనుకూలంగా మలుచుకోవాలి అని కేసీఆర్ సూచించారు. ఈ నెల 22 నుంచి రోడ్డు షోలు నిర్వహిస్తామన్నారు. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని రెండు, మూడు అసెంబ్లీ ఏరియాల్లో రోడ్‌షోలు ఉంటాయన్నారు. రోజుకు రెండు, మూడు రోడ్‌షోలు ఉంటాయన్నారు. ఉదయం సమయంలో రైతుల వద్దకు వెళ్లాలని నిర్ణయించారు. సాయంత్రం వేళ రోడ్డు షోలు, కార్నర్ మీటింగ్స్ నిర్వహించనున్నారు. వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్ సెంటర్లలో భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు కేసీఆర్ పేర్కొన్నారు.

# ఆన్‌లైన్ ద్వారా కూడా నామినేషన్ల దాఖలు

మొదటి పేజీ తరువాయి...

29 వరకు నామినేషన్ల విత్ డ్రాకు అవకాశం ఇచ్చింది ఈసీ. మే 13న ఎన్నికలు జరగనుండగా.. జూన్ 4న కౌంటింగ్ జరగనుంది. 19, 23,24వ తేదీల్లో మంచి ముహూర్తం ఉండటంతో ఆ రోజుల్లో ఎక్కువ నామినేషన్లు దాఖలయ్యే ఛాన్స్ కనిపిస్తున్నాయి. 21వ తేదీన మంచి రోజు ఉన్నా.. ఆదివారం కావడంతో నామినేషన్లకు ఛాన్స్ లేకుండా పోయింది. ఓవరాల్ గా ఈనెల 19వ తేదీన ఎక్కువ నామినేషన్లు దాఖలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు లోక్ సభ ఎన్నికల్లో భాగంగా మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. తొలి రోజు వివిధ పార్టీలు, ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు నామినేషన్లు తీసుకున్నారు అధికారులు. ఒక్కో అభ్యర్థి 2 సెట్లు, 3 సెట్లు వేశారు.లోక్‌సభ ఎన్నికలు, సికింద్రాబాద్ కంటోన్మెట్ ఉప ఎన్నిక నామినేషన్లపై ఎన్నికల సంఘం కీలక సూచనలు చేసింది. ఈ మేరకు తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ మీడియాకు పలు కీలక విషయాలను వెల్లడించారు. గురువారం నుంచి నామినేషన్లు ప్రారంభం అయ్యాయని.. ఈనెల 25వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేయొచ్చని తెలిపారు. నామినేషన్ ఫామ్, అఫిడవిట్‌లో అన్ని వివరాలను పూర్తి చేయాలని సూచించారు.ఒక్క అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్ వేసే అవకాశం ఉంటుందని తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థి డిపాజిట్ ఫీజు రూ.25 వేలు చెల్లించాలన్నారు. షెడ్యూల్డ్ తరగతుల వారికి ఫీజులో 15శాతం తగ్గింపు ఉంటుందని వెల్లడించారు. రాజకీయ పార్టీలు ఫామ్ సీఈఓ ఆఫీస్, ఆర్వో ఆఫీస్‌లో ఇవ్వాలని సూచించారు. నామినేషన్ వేసే అభ్యర్థి రీసెంట్ ఫొటోలు ఇవ్వాలని సూచించారు. అభ్యర్థి ఖచ్చితంగా క్రిమినల్ హిస్టరీ పబ్లిష్ చేయాలని ఆదేశించారు.



# రాహుల్ ప్రధాని కావడం ఖాయం

మొదటి పేజీ తరువాయి...

విజయన్ పనిచేయరన్నారు. మణిపూర్ లో వందలాది మంది క్రిస్టియన్లు బీజేపీ గుండాల చేతిలో చనిపోయారని తెలిపారు. ప్రధాని మోడీ, అమిత్ షా మణిపూర్ లో పర్యటించలేదు.. కాని రాహుల్ గాంధీ అక్కడి బాధితులను కలిశారన్నారు. రాసిపెట్టుకోండి%ఱ% జూన్ 9న రాహుల్ గాంధీ ప్రధాని గా ప్రమాణస్వీకారం చేయడం ఖాయమన్నారు. దేశంలో రెండు పరివార్ ల మధ్య పోరాటం జరుగుతోందన్నారు. మోడీ పరివార్ లో ఈడీ, ఈవీఎంలు, సీబీఐ, ఇన్కంట్యాక్స్, అదానీ, అంబానీ ఉన్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఇండియా పరివార్ లో ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ , వాయనాడ్ కుటుంబ సభ్యులున్నారని తెలిపారు. ఇందిరా, రాజీవ్ లు దేశం కోసం ప్రాణత్యాగం చేశారన్నారు. సోనియా, రాహుల్ గాంధీ ప్రధాని పదవిని త్యాగం చేశారన్నారు. వాయనాడ్ ప్రజలు రాహుల్ గాంధీ వైపు ఉన్నారు..నేను ప్రత్యేకంగా ప్రచారం చేయాల్సిన అవసరం లేదన్నారు. రాహుల్ గాంధీ పై వాయనాడ్ ప్రజల అభిమానాన్ని చూద్దామనే నేను తెలంగాణ నుంచి వచ్చా అని తెలిపారు. తెలంగాణ నుంచి పోటీ చేయాలని మేం రాహుల్ గాంధీని కోరామన్నారు. కానీ.. వాయనాడ్ వైపే ఆయన మొగ్గు చూపారన్నారు. గత ఎన్నికల్లో వాయనాడ్ లో 65 శాతం ఓట్లు వచ్చాయి.. ఈ సారి 75 శాతం ఓట్లు రావాలన్నారు. మోడీకి వ్యతిరేకంగా మనం పోరాటం చేస్తున్నామన్నారు. వారణాసి వర్సెస్ వయనాడ్ మధ్య ఇప్పుడు పోరాటం జరుగుతోందన్నారు. వయనాడ్ ప్రజలు ఓటు వేయబోయేది కేవలం ఎంపీ అభ్యర్థికి మాత్రమే కాదు%ఱ% దేశానికి కాబోయే ప్రధానికి అన్నారు.

# నేటినుండి సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన

హైదరాబాద్, ఏప్రిల్ 18 (ప్రభాత ఉదయం): నేడు మహబూబ్ నగర్ లో అభ్యర్థి వంశీ నామినేషన్ ర్యాలీ పాల్గొని, కార్నర్ మీటింగ్ లో మాట్లాడనున్నారు. సాయంత్రం మహబూబాబాద్ లో సభ కి సీఎం బయలుదేరనున్నారు. ఇక నేటి నుంచి సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన చేపట్టనున్నారు. ఉదయం మహబూబ్ నగర్ లో పార్టీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. రేపు సాయంత్రం మహబూబాబాద్ లో జరిగే బహిరంగ సభ లో పాల్గొంటారు. 20 న మెదక్ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. 20 న సాయంత్రం కర్ణాటక లో ప్రచారంలో పాల్గొని, 21న భువనగిరిలో పార్టీ అభ్యర్థి చామల కిరణ్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. 22న ఉదయం ఆదిలాబాద్ లో నిర్వహించే సభలో పాల్గొంటారు. 23న నాగర్ కర్నూల్ జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. 24న ఉదయం జహిరాబాద్, సాయంత్రం వరంగల్ లో నిర్వహించే సభల్లో సీఎం రేవంత్ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రెండురోజులు కేరళ పర్యటనలో భాగంగా.. వాయనాడ్ నియోజకవర్గ అభ్యర్థి రాహుల్ గాంధీకి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై విమర్శలు గుప్పించారు. పినరయి విజయన్ కమ్యూనిస్టు నాయకుడు కాదని, మోడీకి మద్దతిచ్చే కమ్యూనిస్టు అని రేవంత్ రెడ్డి అన్నారు. కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వచ్చే ఇరవై ఏళ్లు రాహుల్ గాంధీ భారత ప్రధానిగా ఉంటారని అన్నారు. గత పదేళ్లుగా వారణాసి ఎంపీ దేశానికి ప్రధానమంత్రిగా పనిచేశారని, వచ్చే 20 ఏళ్లు వాయనాడ్ ఎంపీలే ప్రధానమంత్రిగా ఉంటారని ఆయన వాయనాడ్ ప్రజలకు హామీ ఇచ్చారు.



# భద్రాచలంలో వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం

మొదటి పేజీ తరువాయి...

అప్పగించి ఎలా వెళ్లావో.. అలా ఆ రాజ్యాన్ని మళ్లీ నీ పాదాల చెంత పెట్టేస్తున్నాను అన్నాడు. ఆ మాటలకు శ్రీరాముడు సంతోషించి, తిరిగి రాజ్యాన్ని స్వీకరించడానికి అంగీకరిస్తాడు. 14 ఏళ్ల అరణ్యవాసం పూర్తయి అయోధ్యా నగరానికి వచ్చిన తర్వాత తండ్రి దశరథుడు శ్రీరామునికి పట్టాభిషేకం జరిపించాలని నిర్ణయించాడు. చైత్రశుద్ధ దశమి, పుష్యమి నక్షత్రంలో శ్రీరామునికి అంగరంగ వైభవంగా పట్టాభిషేకం జరిపించాడు.దశరథుని మూడవ భార్య కైకేయిని వివాహం చేసుకునేముందు ఆమెకు పుట్టే సంతానానికి పట్టాభిషేకం చేయాలని ఆమె తండ్రి కైకేయరాజు కోరగా దశరథుడు అంగీకరిస్తాడు. కానీ చివరికి పెద్ద భార్య కౌసల్య పుత్రుడైన శ్రీరామునికే పట్టాభిషేకం జరిపిస్తాడు. శ్రీరామ మహా పట్టాభిషేక మహోత్సవ వేడుకతో భద్రాచలం పులకించింది. వేద మంత్రోచ్ఛరణల మధ్య సింహాసనాన్ని అధిష్ఠించిన రాములవారు భక్తకోటికి నేనున్నానంటూ అభయమిచ్చాడు. కల్యాణమూర్తులు శోభాయాత్రగా మిథిలా ప్రాంగణానికి చేరుకోగానే.. జైశ్రీరామ్ నినాదాలతో ప్రాంగణమంతా మార్మోగింది. గోదావరి నుంచి తీసుకొచ్చిన పుణ్య జలాలను వైదిక పెద్దలు భక్తులపై చల్లి ఆశీస్సులు అందించారు. సీతమ్మతో కలిసి స్వామివారు రాజాధిరాజుగా దర్శనమిచ్చారు. మహా పట్టాభిషేక మహోత్సవానికి హాజరైన రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్. దక్షిణ అయోధ్య భద్రాచలం సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మిథిలా మండపానికి చేరుకుని మహాపట్టాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. శ్రీ సీతారాముల సేవలో తరించడం తన అదృష్టమన్న గవర్నర్.. ప్రజలకు సుభిక్షమైన పాలన అందించడం, సుఖసంతోషాలతో ఉండేలా చూడటమే రామరాజ్య స్థాపన ఉద్దేశమని చెప్పారు.

# చేవెళ్లలో మొదటి రోజు మూడు నామినేషన్లు



నామినేషన్ దాఖలు చేస్తున్న పాలమాకుల మధు




బి. వెంకట్ రమేష్ బాబు



మహ్మద్ ముస్తాఫా రిజ్వాన్

బుద్వేల్, ఏప్రిల్18(ప్రభాత ఉదయం): లోక్ సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. చేవేళ్ళ పార్లమెంట్ నియోజక వర్గానికి సంబంధించి మొదటి రోజు మొత్తం మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయని జిల్లా రిటర్నింగ్ అధికారి శశాంక తెలిపారు. సోషలిస్టు పార్టీ ఇండియా పార్టీ అభ్యర్థిగా బి వెంకట్ రమేష్ బాబు, స్వతంత్ర అభ్యర్థిగా మహమ్మద్ ముస్తాఫా రిజ్వాన్, ఇండియా ప్రజా బంధు పార్టీ అభ్యర్థిగా పాలమాకుల మధులు ఒక్కో సెట్ చొప్పున నామినేషన్లు వేశారు. రాజేందర్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ కార్యాలయంలో నామినేషన్లు వేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన కొత్తకోట మండల సీనియర్ బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ మూలమల్ల భీంరెడ్డి



బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి కి పార్టీ కండువా కప్పి స్వాగతిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్, చిత్రంలో తెలంగాణ రాష్ట్ర ఢిల్లీ ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి



కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ నాయకులు

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

కొత్తకోట, ఏప్రిల్ 18(ప్రభాత ఉదయం) దేవరకద్ర నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన టిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అడ్డాకుల మండలం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కెవిఎన్ రెడ్డి , సర్పంచ్ సుజాత ప్రతాప్ రెడ్డి, ఉపసర్పంచ్ బాలన్న, వార్డ్ మెంబర్లు లక్ష్మీరామిరెడ్డి, జ్యోతి మోగిలన్న, కొండన్న, సత్యనారాయణ రెడ్డి, శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్ గౌడ్, లక్ష్మీకాంత్ రెడ్డి, ప్రకాష్, లాలు, కొండన్న, కురుమన్న, అమ్మన్న , పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గుడిబండ, వడ్డేపల్లి గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు, మహిళలు...

### కాంగ్రెస్ పార్టీలో చేరిన రామకృష్ణాపురం మాజీ సర్పంచ్ మూలమల్ల భీంరెడ్డి ...

కొత్తకోట మండలం రామకృష్ణా పురం గ్రామం మాజీ సర్పంచ్, కొత్తకోట మండల సీనియర్ నాయకులు మూల మల్ల భీమ్ రెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ రాములు , మాజీ సర్పంచ్ బుచ్చన్న, ఉప్పరి స్వామి, మున్నూరు నర్సింహులు, యం. విక్రమ్ సింహారెడ్డి, హబీబ్, కే. రాజు, వెంకటయ్య, ముక్రమ్ మరియు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు....ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయకులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అన్నారు. పార్టీ పాత,కొత్త సమన్వయంతో కలిసి అభ్యర్థి డాక్టర్ వంశీచంద్ర రెడ్డి గెలుపే లక్ష్యంగా గ్రామాలలో పనిచేయాలన్నారు. పార్టీలో చేరిన భీమ్ రెడ్డి మాట్లాడుతూ... కొత్తకోట మండలంలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ వచ్చే విధంగా ప్రజల్లో ఉంటూ ప్రచారం నిర్వహిస్తామన్నారు.



బుద్వేల్ శ్రీ కోట మైసమ్మ దేవాలయం లో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

## ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం

బుద్వేల్, ఏప్రిల్18(ప్రభాత ఉదయం):బుద్వేల్ శ్రీ కోట మైసమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం గురువారం రాత్రి వేద పండితుల మంత్రోచ్చారనల మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయం నుంచి దేవతామూర్తుల విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం కొనసాగింది . అడుగడుగునా మహిళా భక్తులు దేవతామూర్తుల విగ్రహాలకు సాకలు పోస్తూ ....కొబ్బరికాయలు కొడుతూ పూజలు చేస్తూ... స్వాగతం పలికారు . దేవాలయ కమిటీ సభ్యులతో పాటు స్థానిక పెద్దలు పెద్ద ఎత్తున విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలందరినీ చల్లంగా చూడాలని కోట మైసమ్మ అమ్మవారికి మొక్కులు చెల్లించారు.



గద్వాల జిల్లా పరిషత్ చైర్మన్ సరితకు పుష్పగుచ్చం అందజేస్తున్న మల్దకల్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు శేషం పల్లి నరసింహులు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ మల్దకల్ మండల అధ్యక్షుడు శేషంపల్లి నరసింహులు

### కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జెడ్పి చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య.

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18(ప్రభాత ఉదయం) గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శేషంపల్లి నర్సింహులు జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గద్వాల అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ , జెడ్పి చైర్మన్ సరిత తిరుపతయ్య కాంగ్రెస్ పార్టీ లో చేరిన శేషంపల్లి నరసింహులు కుకాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ సరిత మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంతో పాటు పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని,నిరుపేద ప్రజల సంక్షేమ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు శేషం పల్లి నర్సింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు తిమ్మప్ప,లత్తిపురం వెంకట్రామిరెడ్డి,నాగేంద్ర యాదవ్,రాధాకృష్ణ, భాస్కర్ యాదవ్,పెదొడ్డి రామకృష్ణ, తుమ్మల నర్సింహులు,డి.ఆర్,శ్రీధర్,నంబర్ నర్సింహులు, మోహన్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## భార్యకు వీడియో కాల్ చేస్తూ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఓ యువకుడు



సయ్యద్ నయీమ్

బుద్వేల్, ఏప్రిల్18(ప్రభాత ఉదయం) : భార్యకు వీడియో కాల్ చేసి తనకు చెప్పలేనన్ని బాధలు ఉన్నాయని..... తన ఆత్మహత్యకు ఎవరు కారణం కాదని చెబుతూ... ఓ యువకుడు మైలార్ దేవ్ పల్లి రైల్వే గేటు వద్ద ఎంఎంటిఎస్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు . ఈ సంఘటన బుధవారం అర్ధరాత్రి జరిగింది. కాచిగూడ రైల్వే ఇన్స్పెక్టర్ ఎల్లప్ప కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి . ఆర్థిక ఇబ్బందులు, మానసిక బాధల కారణంగా వట్టేపల్లికి చెందిన సయ్యద్ నయీమ్ (28) బుధవారం అర్ధరాత్రి తన భార్య నేహా ఫాతిమాకు వీడియో కాల్ చేసి తాను అనేక బాధలలో, ఇబ్బందుల్లో ఉన్నానని... అందుకే ఆత్మహత్య చేసుకుంటున్నానని చెబుతూ ఎంఎంటీఎస్ రైలు పట్టాలపై పడి ఆత్మహత్య చేసుకున్నాడు. నేహా ఫాతిమా కుటుంబ సభ్యుల లతో కలసి మైలార్దేవపల్లి పోలీసులకు సమాచారం అందించారు. కాచిగూడ రైల్వే ఇన్స్పెక్టర్ ఎల్లప్ప ఆధ్వర్యంలో సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. సయ్యద్ నయీమ్ తనకున్న బాధలతోనే ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన చేసిన వీడియో కాల్ ను బట్టి తెలుస్తుందన్నారు. రైల్వే గేట్ వద్ద ఉన్న సీసీ ఫుటేజ్ లో కూడా స్వయంగా ఆత్మహత్య చేసుకున్నట్లు ఉందని తెలిపాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## రాజేంద్రనగర్ జలమండలి జీఎంగా శ్యాంసుందర్ నాయక్



నూతన జీఎం శ్యాంసుందర్ నాయక్ శుభాకాంక్షలు తెలుపుతున్న జలమండలి ఉద్యోగ సంఘం నాయకులు జావిద్

రాజేంద్రనగర్, ఏప్రిల్ 28(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ జల మండలి డివిజన్ నూతన జనరల్ మేనేజర్ గా శ్యామ్ సుందర్ నాయక్ నియమితులయ్యారు. గురువారం శ్యాంసుందర్ నాయక్ జీఎంగా పదవి బాధ్యతలు స్వీకరించారు. నూతన జీఎంగా పదవి బాధ్యతలు స్వీకరించిన శ్యాంసుందర్ నాయక్ ను ఉద్యోగ సంఘం నాయకులు జావిద్ శుభాకాంక్షలు తెలియజేశారు.



బీజేపీలో చేరిన జాగృతి రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పరమేష్ గౌడ్‌కు స్వాగతం పలుకుతున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి

## బీజేపీలో చేరిన జాగృతి నాయకులు

బుద్వేల్, ఏప్రిల్18(ప్రభాత ఉదయం) : భారతదేశ అభివృద్ధి కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తోనే సాధ్యమని నమ్మి ఈరోజు రాజేంద్రనగర్ నియోజకవర్గం తెలంగాణ జాగృతి అసెంబ్లీ కన్వీనర్ కొండా పరమేష్ గౌడ్ తో పాటు ఆయన అనుచరులు 50 మంది బీజేపీ లో చేరారు. బంజారాహిల్స్ లోని కొండా విశ్వేశ్వర్ రెడ్డి నివాసానికి వెళ్లి వారు బీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, బీజేపీ ద్వారానే దేశాభివృద్ధి అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారా గూడెం మల్లారెడ్డి, రాజేంద్రనగర్ అసెంబ్లీ ఇంచార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి, శంషాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు దేవేందర్, కౌన్సిలర్ కొండా ప్రవీణ్ గౌడ్, పత్తి శ్రీనివాస్ భీమార్జున రెడ్డి, మరియు సీనియర్ నాయకులు దొడ్డే నరసింహ, మల్లేష్ కురుమ, సిద్ధులు కురుమ, సురేందర్ మరియు నూతనంగా పార్టీలో చేరిన చంటి, కొండా సృజన్ గౌడ్, రాజు, ప్రసాద్, జయరాం, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య



బండ్లగూడ ఆర్మీ స్థలంలో ఆత్మహత్య చేసుకున్న గుర్తుతెలియని వ్యక్తి

బుద్వేల్, ఏప్రిల్18(ప్రభాత ఉదయం):ఆర్మీ స్థలంలో గుర్తుతెలియని వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. .ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం... బండ్లగూడ షాదన్ కళాశాల ప్రాంతంలో ఆర్మీకి చెందిన ఖాళీ స్థలం ఉంది ఓ గుర్తు తెలియని వ్యక్తి చెట్టుకు లుంగితో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు ఆర్మీ సిబ్బంది రాజేంద్రనగర్ పోలీసులకు గురువారం సాయంత్రం సమాచారం అందించారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని పరిశీలించగా అప్పటికే మూడు రోజుల క్రితం చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చునని వెల్లడించారు. ఆయన వయసు 40 నుండి 45 సంవత్స రాలు ఉంటుందని తెలిపారు. మృతునికి సంబంధించిన ఆచూకీ తెలియ రాలేదు. కుళ్లిపోయిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మాని ఆసుపత్రికి తరలించారు. మృతునికి సంబంధించిన ఎవరైనా ఉంటే రాజేంద్రనగర్ పోలీసులను సంప్రదించాలని కోరారు.

## అత్తాపూర్‌లో 500 క్వింటాళ్ల రేషన్ బియ్యం, 30 క్వింటాళ్ల గోధుమలు స్వాధీనం



రేషన్ బియ్యం లోడుతో ఉన్న లారీ

బుద్వేల్, ఎప్రిల్18(ప్రభాత ఉదయం) : అత్తాపూర్ పిల్లర్ నెంబర్ 162 సమీపంలోని గోదాములో నిల్వ ఉంచిన 500 క్వింటాళ్ల రేషన్ బియ్యం , 30 క్వింటాళ్ల గోధుమలను పౌరసరఫరాల. శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి వచ్చిన టాస్క్ ఫోర్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన మూడు రోజుల క్రితం జరిగింది . వివరాలను సరూర్ నగర్ ఏఎస్ఓ బాల సరోజ గురువారం వెల్లడించారు . అత్తాపూర్ లో కిషన్ బాగ్ కు చెందిన మహమ్మద్ ఇమ్రాన్ అనే వ్యాపారి గోదాము ఉంది . ఆ గోదాంలో నిల్వ ఉంచిన 500 క్వింటాళ్ల రేషన్ బియ్యం, 30 క్వింటాళ్ల గోధుమలు విశ్వసనీయ సమాచారం మేరకు రంగారెడ్డి జిల్లా డిఎస్ఓ మనోహర్ రాథోడ్, సరూర్ నగర్ ఏ ఎస్ ఓ బాల సరోజ నేతృత్వంలో దాడులు నిర్వహించి పట్టుకున్నట్లు తెలిపారు . వీటి విలువ రూ. 19 లక్షల వరకు ఉంటుందన్నారు . మహ్మద్ ఇమ్రాన్ పై 6ఏ సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. స్వాధీనం చేసుకున్న గోధుమలు, బియ్యాన్ని కిస్మత్పూర్ లో గల పౌరసరఫరాల శాఖ గోదాముకు తరలించామన్నారు.



## మండల విద్యాధికారి కొండారెడ్డి పదవి విరమణ

మల్దకల్, ఏప్రిల్18(ప్రభాత ఉదయం): మల్దకల్ , గట్టు మండలాల మండల విద్యాధికారి కొండారెడ్డి పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో సీపీయస్ సంఘం జోగులాంబ గద్వాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా సహా అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి,మల్దకల్ మండల అధ్యక్షులు రవి గౌడ్,జిల్లా సభ్యులు ప్రతాప్, కర్రెప్ప తదితరులు పాల్గొన్నారు.



తరుణ్‌ను సన్మానిస్తున్న రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎర్ర అంజయ్య, అధ్యాపకులు

## ప్రభుత్వ కళాశాల విద్యార్థి మొదటి ప్రయత్నంలోనే ఐఏఎస్‌గా ఎంపిక

బుద్వేల్, ఏప్రిల్18(ప్రభాత ఉదయం):రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి డీ.తరుణ్ కుమార్ యు పి ఎస్ సి ప్రకటించిన ఫలితాలలో ఆల్ ఇండియా స్థాయిలో 231 ర్యాంక్ సాధించి ఐఏఎస్ గా సెలెక్ట్ అయ్యాడు. . తరుణ్ స్వగ్రామం వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలోని మంచిని పల్లి గ్రామం. ఇతను ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో విద్యను అభ్యసించి ఇంటర్మీడియట్ ను 2017-19 విద్యా సంవత్సరంలో రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పూర్తి చేశాడు. అనంతరం బీటెక్ చదివాడు. ఆ తర్వాత సివిల్స్ పరీక్షలు రాసాడు. నిరుపేద కుటుంబానికి చెందిన తరుణ్ ప్రభుత్వ కళాశాలలో చదివి మొదటి ప్రయత్నంలోనే అత్యుత్తమ ర్యాంకు సాధించడం చాలా గొప్ప విషయమనీ, ఇది ప్రభుత్వ కళాశాలలో చదివే ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకం అని రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎర్ర అంజయ్య అన్నారు. ప్రిన్సిపాల్ తన సిబ్బందితో కలిసి తరుణ్ స్వగ్రామమైన మంచిని పల్లికి వెళ్లి తరుణ్ ను, అతని తల్లిదండ్రులులు దయ్యాల బాలయ్య - చంద్రకళ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మాన్య, కిరణ్ కుమార్, చంద్రశేఖర్, మురళి, పార్థసారథి, నర్సింగ్, పాల్గొన్నారు.

# అరుణమ్మ నామినేషన్ జాతర అదిరిందిగా..

**కాషాయమమైన మహబూబ్ నగర్ పురవీధులు**
**ఇసుకేస్తే రాలనంతగా తరలొచ్చిన బీజేపీ శ్రేణులు**
**భారీ జనసందోహం నడుమ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేసిన బీజేపీ అభ్యర్థి అరుణమ్మ**
**నామినేషన్ సందర్భంగా అరుణమ్మ నీరాజనాలు పలికిన పాలమూరు ప్రజలు**

మహబూబ్ నగర్,ఏప్రిల్18(ప్రభాత ఉదయం): ఎటు చూసినా.. జనమే జనం.. అది బీజేపీ ప్రభంజనం.. కళాకారుల ఆటపాటు, పంజాబీ డోల్ వాయిద్యకారుల విన్యాసాలు, మిన్నంటి జై బీజేపీ నినాదాలు, కార్యకర్తల కోలాహలం నడుమ మహబూబ్ నగర్ పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా అరుణమ్మ నామినేషన్ గ్రాంఇడ్ సక్సెస్ అయ్యింది. సుమారు 7 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి 10వేల మందికిగా తరలొచ్చిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు

### గోమాత పూజలతో ఇంటి నుంచి బయటకు..

నామినేషన్ వేసేందుకు ఇంటి నుంచి బయల్దేరిన అరుణమ్మ ముందుగా గోమాల పాద పూజ చేశారు. అనంతరం అక్కడి నుంచి బయల్దేరి కాటన్ మిల్లు వద్ద నున్న వెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకుని స్వామి వారి పాదాల చెంత నామినేషన్ పత్రాలు ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా స్వామివారి దర్శన ఏర్పాట్లు చేసిన అర్చకులు అరుణమ్మకు ఆ వెంకటేశ్వర స్వామివారి ఆశీర్వాలు, తీర్థప్రసాదాలు అందజేశారు.

### భారీ బైక్ ర్యాలీతో వెళ్లి నామినేషన్

అదిగదిగో వస్తోంది.. అరుణమ్మ నేను లోకల్ అంటూ గర్జించింది జేజమ్మ.. అశేషంగా తరలివచ్చిన అభిమానుల కోలాహం నడుమ కాటన్ మిల్ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి కలెక్టరేట్ ఆఫీస్ వరకు భారీగా బైక్ ర్యాలీగా బయల్దేరి వెళ్లి ఎన్నికల అధికారి , కలెక్టర్ రవినాయక్ కు రాజ్యసభ ఎంపీ డా.లక్ష్మణ్, ఎమ్మెల్సీ రవీందర్ రెడ్డి తోకలిసి అరుణమ్మ తన నామినేషన్ పత్రాలు సమర్పించారు.



నామినేషన్ పత్రం సమర్పిస్తున్న మహబూబ్ నగర్ ఎంపీ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ

### అన్నపూర్ణ గార్డెన్స్ నుంచి క్లాక్ టవర్ వరకు భారీ ర్యాలీ

నామినేసన్ అనంతరం అన్నపూర్ణ గార్డెన్స్ నుంచి వన్ టౌన్ పోలీస్టేషన్ మీదుగా క్లాక్ టవర్ వరకు భారీ ర్యాఈ నిర్వహించారు. ఈర్యాలీలో బంజారా కళాకారులు, పంజాబీ బ్యాండ్ మేళాల విన్యాసాలు , మహిళల నృత్యాలతో ఆద్యంతం ఆకట్టుకుంది.

### అరుణమ్మకు జననీరాజనం

అరుణమ్మ నామినేషన్ ర్యాలీకి ప్రజలు , బీజేపీ శ్రేణులు బ్రహ్మరథం పట్టారు. సుమారు 7 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి వేలాదిగా తరలి వచ్చిన బీజేపీ సైనికులంతా కాషాయ జెండాలు ,తలపాగాలు ధరించినతీరు ప్రత్యేకంగా ఆకట్టుకుంది. అరుణమ్మతో కలిసి ముందు సాగిన బీజేపీ శ్రేణులు అడుగడుగునా అరుణమ్మపై పూల వర్షం కురిపిస్తూ నీరాజనాలు పలికారు. పాలమూరులో అరుణమ్మ గెలుపు ఖామన్న సంకేతాలనిచ్చారు.



నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా నామినేషన్ పత్రం సమర్పిస్తున్న పి భరత్ ప్రసాద్

### ఆకట్టుకున్నకళాకారుల ఆటపాటలు

అరుణమ్మ నామినేషన్ ర్యాలీలో కళాకారుల ఆటపాటలు స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచాయి. ముఖ్యంగా గిరిజనుల సంప్రదాయ నృత్యాలు, ఒగ్గు కళాకారుల ఆటపాటలు, పంజాబీ డోల్ః విన్యాసాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.

# గట్టెక్కిన ముంబై

ఐపీఎల్ 2024లో ముంబై ఇండియన్స్ మూడో విజయాన్ని సాధించింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో రాణించి పంజాబ్ జట్టును 9 పరుగుల తేడాతో ఓడించింది. ఈ మ్యాచులో పంజాబ్ ఓడినా ఆ జట్టు బ్యాటర్ అశుతోష్ శర్మ మాత్రం తన మెరుపు బ్యాటింగ్‌తో ముంబైకి చెమటలు పట్టించాడు. ముంబై పేసర్ జస్ప్రీత్ బుమ్రా 3 వికెట్లతో రాణించాడు.


© BCCI



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024లో ముంబై ఇండియన్స్ జట్టు మూడో విజయాన్ని సాధించింది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఉత్కంఠ మ్యాచులో 9 పరుగుల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసి 192/7 పరుగులు చేసిన ముంబై.. అనంతరం పంజాబ్‌ను 183 పరుగులకు ఆలౌట్ చేసింది. ఈ ఫలితంతో ఈ సీజన్‌లో ముంబై ఇండియన్స్ మూడో విజయాన్ని, పంజాబ్ ఐదో ఓటమిని నమోదు చేసింది.

193 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్‌కు.. ఆదిలోనే భారీ ఎదురుదెబ్బ తగిలింది. టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా 2, గెరాల్డ్ కొయెట్జీ 2 వికెట్లతో చెలరేగడంతో 2.1 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయింది. సామ్ కర్రన్ (6), ప్రభ్ సిమ్రాన్ సింగ్ (0), రిలీ రూసో (1), లియామ్ లివింగ్ స్టోన్ (1)లు ఔట్ అయ్యారు. దీంతో పంజాబ్ ఓటమి ఖాయమని అంతా భావించారు.

కానీ ఈ సీజన్‌లో విశేషంగా రాణిస్తున్న శశాంక్ సింగ్ (25 బంతుల్లో 41 రన్స్), అశుతోష్ శర్మ (28 బంతుల్లో 61 రన్స్) చేయడంతో అనూహ్యంగా పంజ్ కింగ్స్ పోటీలోకి వచ్చింది. ఓ దశలో 16 ఓవర్లకు 165/7తో నిలిచింది. క్రీజులో అశుతోశ్ శర్మ ఉండటంతో పంజాబ్ గెలిచేలా కనిపించింది. కానీ 17వ ఓవర్ వేసిన బుమ్రా కేవలం 3 పరుగులు మాత్రమే ఇచ్చాడు. దీంతో చివరి 3 ఓర్లలో పంజాబ్‌కు 25 పరుగులు అవసరమయ్యాయి.

కానీ 18 ఓవర్ తొలి బంతికే అశుతోష్ శర్మ ఔట్ కావడంతో పంజాబ్ ఆశలపై నీళ్లు చల్లినట్లయింది. అప్పటికే బ్యాటర్లంతా ఔట్ కాగా.. హర్‌ప్రీత్ బ్రార్, రబాడా కూడా ఔట్ కావడంతో పంజాబ్ కథ ముగిసింది. విజయానికి 9 పరుగుల దూరంలో నిలిచిపోయింది. 19.1 ఓవర్లలో పంజాబ్.. 183 పరుగులకు ఆలౌట్ అయింది. ముంబై బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా 3, గెరాల్డ్ కొయెట్జీ 3, ఆకాశ్ మధ్వాల్ 1, హార్దిక్ పాండ్యా 1, శ్రేయస్ గోపాల్ 1 వికెట్ పడగొట్టారు.

అంతకుముందు బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 192/7 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్ (53 బంతుల్లో 78 రన్స్), రోహిత్ శర్మ (25 బంతుల్లో 36 రన్స్), తిలక్ వర్మ (18 బంతుల్లో 34 రన్స్) రాణించారు. పంజాబ్ కింగ్స్ బౌలర్లలో హర్షల్ పటేల్ 3 వికెట్లు, సామ్ కర్రన్ 2 వికెట్లు, కగిసో రబాడ 1 వికెట్ పడగొట్టారు.



## క్వార్టర్ ఫైనల్లో అనిరుధ్ జోడీ

జీఎన్‌పీ సెగురోస్ ఓపెన్ ఏటీపీ చాలెంజర్-125 టెన్నిస్ టోర్నీ పురుషుల డబుల్స్ విభాగంలో హైదరాబాద్ ప్లేయర్ అనిరుధ్ చంద్రశేఖర్ శుభారంభం చేశాడు. మెక్సికోలో జరుగుతున్న ఈ టోర్నీ తొలి రౌండ్‌లో అనిరుధ్ (భారత్)-హాన్స్ హచ్ వెర్డ్గో (మెక్సికో) ద్వయం 4-6, 6-4, 11-9తో చార్లెస్ బ్రూమ్ (బ్రిటన్)-ఆడమ్ వాల్టన్ (ఆస్ట్రేలియా) జోడీపై విజయం సాధించి క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. 88 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో అనిరుధ్ జంట తమ సర్వీస్‌ను రెండుసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను రెండుసార్లు బ్రేక్ చేసింది. నిర్ణాయక 'సూపర్ టైబ్రేక్'లో అనిరుధ్ జోడీ పైచేయి సాధించింది. మరో తొలి రౌండ్ మ్యాచ్‌లో నాలుగో సీడ్ జీవన్ నెడున్‌జెళియన్-అర్జున్ ఖడే (భారత్) ద్వయం 3-6, 6-3, 7-10తో ఆంటోని బెలిర (స్విట్జర్లాండ్)-లుకా సాంచెజ్ (ఫ్రాన్స్) జోడీ చేతిలో ఓడిపోయింది.




## హంపి, వైశాలి విజయం

టొరంటో: క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్ మహిళల విభాగంలో పోటీపడుతున్న భారత గ్రాండ్‌మాస్టర్లు కోనేరు హంపి, వైశాలి 11వ రౌండ్‌లో విజయం సాధించారు. సలీమోవా నుర్గ్యుయెల్ (బల్గేరియా)తో జరిగిన గేమ్‌లో హంపి 90 ఎత్తుల్లో... అలెగ్జాండ్రా గొర్యాక్‌చినా (రష్యా)తో జరిగిన గేమ్‌లో వైశాలి 70 ఎత్తుల్లో గెలిచారు. ఈ టోర్నీలోకి హంపికిది రెండో విజయంకాగా, వైశాలి ఖాతాలో మూడో గెలుపు చేరింది. 11వ రౌండ్ తర్వాత హంపి 5.5 పాయింట్లతో నాలుగో స్థానంలో, వైశాలి 4.5 పాయింట్లతో ఏడో స్థానంలో ఉన్నారు. మరోవైపు ఓపెన్ విభాగంలో 11వ రౌండ్‌లో భారత గ్రాండ్‌మాస్టర్లు ప్రజ్ఞానంద, విదిత్‌లకు ఓటమి ఎదురుకాగా, దొమ్మరాజు గుకేశ్ 'డ్రా' నమోదు చేశాడు. ప్రజ్ఞానంద 54 ఎత్తుల్లో హికారు నకముర (అమెరికా) చేతిలో, విదిత్ 67 ఎత్తుల్లో నిపోమ్‌నిషి (రష్యా) చేతిలో పరాజయం పాలయ్యారు. గుకేశ్, కరువానా (అమెరికా) గేమ్ 40 ఎత్తుల్లో 'డ్రా'గా ముగిసింది. 11వ రౌండ్ తర్వాత గుకేశ్ 6.5 పాయింట్లతో రెండో స్థానంలో, ప్రజ్ఞానంద 5.5 పాయింట్లతో 5వ స్థానంలో, విదిత్ 5 పాయింట్లతో ఆరో స్థానంలో ఉన్నారు.



## నిన్ను నా సినిమాలోకి తీసుకున్నందుకు పశ్చాత్తాపడుతున్నా..


### ఆ నటుడికి డైరెక్టర్ సందీప్ కౌంటర్..



డైరెక్టర్ సందీప్ రెడ్డి.. ఇప్పుడు ఈ పేరు తెలియని సినీ ప్రేమికుడు ఉండరు. తన లతో బాక్సాఫీస్ షేక్ చేయడం ఆయనకు అలవాటే. అలాగే విమర్శలు, ప్రశంసలు కూడా సందీప్ సినీ ప్రయాణంలో కొత్తేమి కాదు. తన చిత్రాలపై ఎవరెన్ని కామెంట్స్ చేసినా అంతగా పట్టించుకోరు. కొన్నిసార్లు మాత్రం తనదైన స్టైల్లో విమర్శలకు కౌంటర్స్ ఇస్తుంటారు. రౌడీ హీరో విజయ్ దేవరకొండకు హీరోగా కెరీర్ టర్నింగ్ పాయింట్ ఇచ్చిన చిత్రం అర్జున్ రెడ్డి. ఈ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు సందీప్. ఇదే చిత్రాన్ని హిందీలో కబీర్ సింగ్ పేరుతో రూపొందించారు. ఆ తర్వాత కొన్నాళ్లకే బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్‌తో యానిమల్ చిత్రాన్ని తెరకెక్కించారు. గతేడాది విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రూ. 900 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఈ కు అడియన్స్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చినా.. సినీ ప్రముఖులు, క్రిటిక్స్ మాత్రం తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇందులో నెగిటివిటీ ఎక్కువగా ఉందని.. చెత్త అంటూ విరుచుకుపడ్డారు. ఇక యానిమల్ మూవీపై కామెంట్స్ చేసిన అమీర్ ఖాన్ మాజీ భార్య కిరణ్ రావు, రచయిత జావేద్ అక్తర్ కు కౌంటరిచ్చారు సందీప్. ఇక ఇప్పుడు బాలీవుడ్ నటుడిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు సందీప్. అతడిని తన లోకి తీసుకున్నందుకు పశ్చాత్తాపడుతున్నానని చురకలు అంటించారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. బాలీవుడ్ నటుడు అదిల్ హుస్సేన్ డైరెక్టర్ సందీప్ తెరకెక్కించిన కబీర్ సింగ్ లో కాలేజీ ప్రిన్సిపాల్ పాత్రలో నటించాడు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అదిల్ మాట్లాడుతూ.. కబీర్ సింగ్ చేసినందుకు పశ్చాపడుతున్నానని అన్నారు. ఆ పాత్ర చేయకుండా ఉండాల్సిందని అన్నారు. 'కబీర్ సింగ్ లో నేను పోషించిన పాత్ర, సీన్ మంచిదే.. కానీ నే కాదు.. నాకు కథ తెలియకుండా నటించాను. రిలీజ్ అయ్యాక చూసి మధ్యలోనే వచ్చేసాను. ఇలాంటి నా నేను చేసింది అని ఫీల్ అయ్యాను. కబీర్ సింగ్ మూవీ చేసినందుకు పశ్చాత్తాపడుతున్నాను. ఇలాంటి మూవీ చూడమని ఎవరిని సజెస్ట్ చేయను. మా భార్యకు చెప్తే నన్ను తిడుతుంది ఇలాంటి చేసినందుకు' అంటూ చెప్పుకొచ్చాడు. ఇక అతడి మాటలపై సందీప్ గట్టిగానే రియాక్ట్ అయ్యారు. అదిల్ హుస్సేన్ మాట్లాడిన వీడియోను షేర్ చేస్తూ.. 'మీరు గొప్పగా భావించి నటించిన 30 లలో రాని గుర్తింపు .. ఎందుకు నటించానా ? అని ఫీలవుతున్న ఈ బ్లాక్ బస్టర్‌తో మీ సొంతమైంది. అందుకు మీరు పశ్చాత్తాపడుతున్నారా?.. మిమ్మల్ని నా లో పెట్టుకున్నందుకు ఇప్పుడు నేను పశ్చాత్తాపపడుతున్నాను. మీ ఫ్యాషన్ కంటే మీ దురాశ పెద్దది. నేను మీ ముఖాన్ని AI సాయంతో మార్చి మీరు సిగ్గుపడకుండా నేను కాపాడతాను.. అప్పుడు హ్యాపీగా నవ్వుకోండి' అంటూ కౌంటరిచ్చాడు. ప్రస్తుతం సందీప్ చేసిన ట్వీట్ నెట్టింట వైరలవుతుంది.

## పుష్ప 2 నుంచి మరో పవర్ ఫుల్ టీజర్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటిస్తోన్న పుష్ప 2 పై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి . ఇటీవలే అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఈ టీజర్‌ను విడుదల చేశారు. ఇది ఫ్యాన్స్ కు మరింత థ్రిల్ ఇచ్చింది. టీజర్ దెబ్బకు యూబ్యూట్ షేక్ అయిపోయింది. మిలియన్ల కొద్దీ వ్యూస్ వచ్చాయి. అదే సమయంలో పుష్ప 2 టీజర్ పై కొందరు విమర్శలు గుప్పించారు. టీజర్ లో కనీసం ఒక్క డైలాగు కూడా లేదని, అల్లు అర్జున్ ఒక్కడినే హైలెట్ చేశారని ట్రోల్స్ వచ్చాయి. సోషల్ మీడియాలోనూ దీనిపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఇది హీరో అల్లు అర్జున్, డైరెక్టర్ సుకుమార్ ల దృష్టికి కూడా వెళ్లినట్లు సమాచారం. ఈనేపథ్యంలో అభిమానుల కోసం పుష్ప 2 చిత్ర బృందం మరో కొత్త టీజర్‌ను సిద్ధం చేసినట్లు సమాచారం. త్వరలో ఈ టీజర్‌ను విడుదల చేస్తారని తెలుస్తోంది. కాగా మే నెలాఖరుకు పుష్ప 2 షూటింగ్ పూర్తవుతుంది. ఆ తర్వాత పోస్ట్ ప్రొడక్షన్ తో పాటు ప్రమోషన్ వర్క్ కూడా స్టార్ట్ చేయాలని చిత్రబృందం ప్లాన్ చేసింది. సుకుమార్ దర్శకత్వంలో 'పుష్ప 2' తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ సరసన రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తోంది. సునీల్, అనసూయ, ఫాహద్ ఫాజిల్ డాలీ ధనంజయ్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సమకూర్చారు. 'పుష్ప' లోని పాటలు సూపర్ హిట్‌గా నిలిచాయి. దీంతో 'పుష్ప 2' పాటలపై కూడా అంచనాలు పెరిగాయి. 'పుష్ప 2' విడుదలకు ముందే వెయ్యి కోట్ల రూపాయల బిజినెస్ చేసినట్టు సమాచారం. ఈ ఓటీటీ రైట్స్, టీవీ రైట్స్, థియేట్రికల్ రైట్స్ రికార్డు ధరలకు అమ్ముడుపోయాయని తెలుస్తోంది. నార్త్ ఇండియాలోనూ ఈ చిత్రానికి డిమాండ్ ఏర్పడింది. మైత్రి మూవీ మేకర్స్ సంస్థ భారీ బడ్జెట్ తో పుష్ప 2 చిత్రాన్ని నిర్మిస్తోంది. స్వాతంత్ర్య దినోత్సవం కానుకగా ఆగస్టు 15న ఈ ను రిలీజ్ చేస్తున్నారు. ఆ రోజు సెలవు ఉంటుంది కాబట్టి కు రికార్డు కలెక్షన్లు వస్తాయని భావిస్తున్నారు.






## రాజాసాబ్ చిత్రీకరణలో ఆలస్యం

అగ్ర నటుడు ప్రభాస్ చాలా సినిమాలతో చాలా బిజీగా వున్నారు. ఒకపక్క 'కల్కి 2898ఏడి' ముగింపు దశలో వుంది ఆ సినిమాకోసమని విదేశాలకు కూడా వెళ్లి వచ్చారు, ఇంకోపక్క 'సలార్ 2' షూటింగ్ కూడా చెయ్యాలి. ఈ రెండు సినిమాలు ఇలా ఉంటే ఇంకో సినిమా 'ది రాజా సాబ్' సినిమా కూడా చిత్రీకరణ ఎప్పుడో మొదలైంది. ఈ సినిమాకి మారుతి దర్శకుడు, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాతలు. జనవరిలో ఈ సినిమా నుండి ప్రభాస్ మొదటి చిత్రాన్ని కూడా విడుదల చేసిన సంగతి కూడా తెలిసిందే. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న సంగతి అందరికీ తెలిసిన విషయమే. అయితే ఇప్పుడు ఈ సినిమా చిత్రీకరణ చాలా నత్త నడకగా సాగుతోందని పరిశ్రమలో టాక్ నడుస్తోంది. ఎందుకంటే సంజయ్ దత్ ఒకరోజు చిత్రీకరణలో పాల్గొంటే ఇంకో రోజు తనకి వొంట్లో బాగోలేదని చిత్రీకరణకు రావటం లేదని తెలుస్తోంది. అదీ కాకుండా సంజయ్ దత్ కి సహాయకులుగా చాలామంది వున్నారని, వాళ్లందరికీ కూడా నిర్మాణ సంస్థ నుండే జీతాలు వెళతాయని అంటున్నారు. అందువలన అతను సరిగ్గా రాకపోవటంతో చిత్రీకరణకు అయ్యే ఖర్చు చాలా వృధా అవుతోందని, దీనివలన ఈ సినిమా బ్జడెట్ విపరీతంగా పెరిగిపోతోందని కూడా పరిశ్రమలో అనుకుంటున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.